प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक

RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi

Website : www.rbi.org.in

ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001

**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేది :** 08/02/2024

# నకోదర్ హిందూ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్, నకోదర్, జిల్ల జలంధర్, పంజాబ్ వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నగదు జరిమానా విధింపు

'ఆదాయ గుర్తింపు, ఆస్తి వర్గీకరణ, ప్రొవిజనింగ్ మరియు ఇతర సంబంధిత విషయాలు- (IRAC నిబంధనలు)' మరియు 'సూపర్వైజరి యాక్షన్ ఫ్రేమ్ వర్క్ (SAF) సంబంధించి ఆర్బీఐ రూపొందించిన నిర్దిష్ట నిబంధనలను ఉల్లంఘించినందున రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A (1)(c) తో పాటు 46(4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా ఫిబ్రవరి 03, 2024 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా నకోదర్ హిందూ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్, నకోదర్, జిల్ల జలంధర్, (బ్యాంక్) వారి పై ₹6 లక్షలు (ఆరు లక్షల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించడమైనది.

ఇట్టి చర్య బ్యాంక్ నిర్దిష్ట నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి లావాదేవిలతో గానీ, ఒప్పందాల చెల్లుబాటు విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం:**

మార్చి 31, 2022 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి ఆర్బీఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ తనిఖీలో భాగంగా రిస్క్ అంచనా నివేదిక మరియు దానికి

సంబంధించిన అన్ని ప్రత్యుత్తరాల సమగ్ర పరిశీలన ద్వారా బ్యాంకు (i) IRAC నిబంధనలు అనుసరించుటలో విఫలం (ii) డివిడెండ్ చెల్లింపు, ఒకే ఋణగ్రహీతకు నియంత్రిత పరిమితికి మించి 50% కు పైగా ఋణ మంజూరు/నవీకరణ, SAF కింద జారీ చేయబడిన నిర్దిష్ట ఆదేశాలను ఉల్లంఘించి నిర్దేశిత పరిమితిని మించిన మూలధన వ్యయం, బహుమతులు మంజూరు చేయడం ద్వారా నిర్వహణ వ్యయం చేయడం జరిగిందన్న విషయాలు వెల్లడైనవి.

ఆర్బీఐ రూపొందించిన, పైన పేర్కొన్న నిర్దేశాలను అనుసరించుటలో వైఫల్యం కారణంగా బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పరిశీలించిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, పైన పేర్కొన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించుటలో లోపాలకు గాను బ్యాంకుపై ఆర్బీఐ విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

యోగేష్ దయాల్
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన 2023-2024/1832